# Programme on clean and green at Silpavani and Desi siri on 04-03-2022

# విద్యార్థి దశ నుంచి సేవాభావాన్ని అలవర్చుకోవాలి -ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ



విద్యార్థి దశ నుంచి సేవ భావాన్ని అలవర్చుకోవాలని అలాగే ప్రతి విద్యార్థి తాను చదువుకుంటున్నా విద్యాసంస్థలోని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణతెలిపారు. .

ద్రావిడ విశ్వవిద్యాలయం లోని శిల్పావని ప్రాంతంలో శుక్ర వారం ఎన్ఎస్ఎస్ ఆరవ యూనిట్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ద్రావిడ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ , వర్సిటీ డీన్ ఆచార్య అక్యూటర్ బాబు లు ప్రారంభించగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. చిన్న రెడ్డయ్య ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులతో కలసి ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ టీం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ సేవా భావం అనేది మనిషికి క్రమశిక్షణ ఇస్తుంది అలాగే ఏ పనైనా సరే చేసుకోవడం వలన మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు మన పాఠశాల అయితేనేమి మన కళాశాల అయితే ఏమీ మన విశ్వవిద్యాలయం అయితేనేమి మరొకటి మరొకటి వీటినన్నింటినీ అందంగా పెట్టుకోవడం మన చేతుల్లో ఉందన్నారు. భవిష్యత్ తరాలు ఎంతో ముందుకు వెళ్లాలి కాబట్టి మనకన్నా పెద్దవారు వాళ్ళు ముందు తరాల వారు మనకు ఒక సంస్కృతి జీవనవిధానాన్ని అందించి వెళ్లారు అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి ముఖ్యంగా విద్యావేత్తలైన మనం విద్యా సంస్థలలో నెలకు ఒకసారి లేదా రెండుసార్లు ఈ జాతీయ సేవ కార్యక్రమాలు నిర్వహించడం అందరినీ భాగస్వామ్యం చేయడం మన పరిసరాలను భవన స్థలాలను

పాఠశాలలను కళాశాలలను మన వసతి గృహాలను మనం పనిచేసే కార్యాలయాలను వీటినన్నింటినీ మరింత పరిశుభ్రంగా ఉంచు కుంటే మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుంటా0 విమర్శలు చేయడం ఎవరూ వేలెత్తి చూపడం చాలా సులువైన పని కలానికి ఉన్న బలం ఖడ్గానికి లేదంటారు వ్రాసే వాళ్ళు కూడా ప్రతి ఒక్కరూ కూడా వాటిని ఏ అంశాన్ని ఎత్తి చూపాలి ఏ అంశాన్ని గౌరవంగా ఉంచాలో ఏది చెప్తే పది మందికి ప్రయోజనం గా ఉంటుందో అన్న విషయం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి వ్రాయాలి .అంతేగాని రాయడం అంటే ఒక సామజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.పత్రికా విలేకరి కావచ్చు రచయిత కావచ్చు కథా రచయిత కావచ్చు పదిమందికి ఉపయోగపడే విషయాన్ని రాయాలి. ద్రావిడ విశ్వవిద్యాలయం లోని విద్యార్థులు అందరూ కూడా ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు నెలకు ఒక గంట పాటు విద్యార్థుల తమ శ్రమను సేవా దృక్పథంతో అందించినట్లయితే మెరుగైన వ్యవస్థను తయారు చేయొచ్చని ఆయనతెలియజేశారుపచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయం లోని శిల్పా వని ప్రాంతంలో అనేక రకాల పిచ్చి మొక్కలను రాళ్లను తొలగించి గుంతలు గా ఉన్న చోట మట్టితో చదును చేసి కార్యక్రమం నిర్వహించారు ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ సమక్షంలో నిర్వహించారు. .

ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ ఆదేశాల మేరకు శిల్పా వానిలో సేంద్రియ ఎరువు తయారీ కి అనుకూలంగా గుంతలు తవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలకు సంబంధించిన పీఠాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కు సంబంధించిన డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య డాక్టర్ వి గోపాల్ డాక్టర్ వి పలని డాక్టర్ ఎం సి కేశవమూర్తి డాక్టర్ వి మేరీ జ్యోతి వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




D-U
DRAVIDIAN UNIVERSITY
OPENING OF
'ŚILPA VANI'
By
SRI K.V. RAMANACHARI, I.A.S.
KUPPAM





NATIONAL SERVICE SCHEME
NSS UNIT - VI